



మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

జూన్, 2026 సంపుటి 16 , సంచిక 1

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc



NTR 103వ జయంతి




ఎన్డీయే ప్రభుత్వం పై ప్రజల్లో విశ్వాసం పెరిగింది .. నరేంద్ర మోదీ 3వ పేజీలో...



జూలై 17 నుంచి 19 వరకు టీటీఎ మహాసభలు 11వ పేజీలో...



సరికొత్త చరిత్ర సృష్టించిన మహానాడు 2026 మహానాడు వేదికగా 21 తీర్మానాలు 5వ పేజీలో...



న్యూయార్క్‌లో తానా (TANA) ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం 16వ పేజీలో...



సింగపూర్‌లో వైభవంగా వాసవి జయంతి 9వ పేజీలో...



ప్రముఖ దర్శకుడు, నటుడు భారతీ రాజా (84) కన్నుమూత 18 వ పేజీలో...



న్యూయార్క్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు 10వ పేజీలో...



CRESCENT
Building Permission No: 1/C20/00309/2022
TG RERA Registration No: P02500004515 rera.telangana.gov.in
CANDEUR
Build with Honesty
A Landmark Ready to Welcome You
Smart Investment
Grand Returns
PAY 50% NOW 50% ON POSSESSION
LIMITED OFFER
AVAILABLE ON SELECT UNITS ONLY.
T&C Apply*
Price Revision Soon
HANDOVER STARTED
CLUB CRESCENT
1824 - 2656 SQ. FT.
3 BHK LUXURY HOMES
62,000 SQ. FT. CLUBHOUSE
1.85 CR* ONWARDS
Clubhouse Amenities:
• Table Tennis
• Billiards
• Yoga Room
• Steam & Sauna Room
• Restaurant
• Conference Room
• Gym
• Home Theater
• Spa & Saloon
• Work Stations
• Grand Entry
• Barbecue Zone
• Aerobic & Dance Room
• Indoor Swimming Pool
+91 70260 17211
Serilingampally, near Gachibowli, Hyderabad.
Scan for Website

# ఎన్డీయే ప్రభుత్వం పై ప్రజల్లో విశ్వాసం పెరిగింది .. నరేంద్ర మోదీ




ఎన్డీయే అధికారంలోకి వచ్చాక అనేక మార్పులు తెచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం పై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని దేశ అభివృద్ధి జరగాలంటే స్థిరమైన ప్రభుత్వం ఉండాలని ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ప్రధానిగా 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎక్కువ కాలం ప్రధానిగా ఉండే అవకాశం ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీయే లో ఉ న్న అన్ని పార్టీలకు ఈ విజయం దక్కుతుందని దేశ రాజకీయాల్లో ఇది ఒక చారిత్రాత్మక రోజుగా అభివర్ణించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వ్యవస్థలు ధ్వంసం అయ్యాయని, వేల కోట్ల కుంభకోణాలు జరిగాయని అభివృద్ధి రేటు దారుణంగా ఉండేదని అన్నారు, ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక రోడ్లు, రైల్వేలు , విమానాశ్రయాలు అభివృద్ధి పై దృష్టి పెట్టామని, ఇంటర్నెట్ వాడే వారి సంఖ్య 25 కోట్ల నుండి 100 కోట్లకు పెరిగిందని , దేశం 2014 కు ముందు తర్వాత మార్పు, అభివృద్ధి ఎలా వుందో గమనించాలి అన్నారు. మా ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు కూడా ఆమోదించారని మోదీ పేర్కొన్నారు. ఆర్టికల్ 370 ని రద్దుచేశాం, నక్సలిజాన్ని నిర్మూలించాము, 'వికసిత్ భారత్ 2047' వైపు అడుగులు వేగంగా వేస్తున్నామన్నారు.దేశంలో వస్తున్న పెను మార్పులను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తుందని అన్నారు. ప్రపంచంలో పలు దేశాలు సమస్యల పరిష్కారం కోసం మన వైపు చూస్తున్నాయని అన్నారు.



ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికై సుదీర్ఘ కాలం ప్రధానిగా కొనసాగుతున్న నరేంద్ర మోదీని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అభినందించారు. రికార్డు స్థాయిలో ప్రధానిగా 12 ఏళ్ల ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న నరేంద్ర మోదీకి పలువురు ఎన్డీయే మిత్రపక్షాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# మోదీ యూరప్ పర్యటన విజయవంతం



భారత ప్రధాని నరేంద్రమోదీ ఇటీవల జరిపిన యూరప్ పర్యటన విజయవంతమైంది. యూరప్ పర్యటనలో ఉన్న భారత ప్రధాని మోదీ నార్వే ప్రధాని జోనాస్ గార్ స్టోర్‌తో శు ద్ధ ఇంధనంలో సమష్టి కృషే ధ్యేయంగా హరిత వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నారు. శుద్ధ ఇంధనం మొదలు వాతావరణ మార్పులను తట్టుకోవడం, తక్కువ కర్బన ఉ ద్గారాలు వెదజల్లేలా సముద్రవాణిజ్యాన్ని ప్రోత్సహించడం, డిజిటల్ సాంకేతిక, అంతరిక్షం, ఆర్కిటిక్ ఖండంలో పరిశోధన దాకా పలు అంశాలపై నార్వే ప్రధానితో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. వచ్చే 15 ఏళ్లలో భారత్‌లోకి 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులతోపాటు పది లక్షల ఉద్యోగాల కల్పనకు భారత్, యురోపియన్ స్వేచ్ఛా, వాణిజ్య ఒప్పందం బాటలుపరుస్తుంది. వచ్చే నాలుగేళ్లలో నార్వే, భారత్ ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపు అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఆర్కిటిక్‌లో భారత పరిశోధనా కేంద్రం 'హిమాద్రి'కి నార్వే ఎంతగానో సాయపడుతోంది. ఇస్రో, నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య అవగాహన ఒప్పందం కుదరడం సంతోషకరం. నార్వే అత్యున్నత పౌర పురస్కారం 'ది గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది రాయల్ నార్వేనియన్ ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను మోదీ అందుకున్నారు. భారత్--నార్వే సత్సంబంధాలను సమున్నత శిఖరాలకు చేర్చేందుకు మోదీ చేస్తున్న కృషి, ఆయన దార్శనిక నాయకత్వానికిగాను మోదీని ఈ పురస్కారంతో గౌరవిస్తున్నట్లు నార్వే ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ మెడల్‌ను రాజప్రాసాదంలో నార్వే రాజు హరాల్డ్--5 స్వయంగా మోదీకి ప్రదానంచేశారు.



# మోదీ ఇటలీ పర్యటన....

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఇటలీలో కూడా పర్యటించారు. ఇటలీ వెళ్లడానికి ముందు యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే దేశాల్లో మోదీ పర్యటించారు. ఈ దేశాలతో పలు కీలక ఒప్పందాలు కూడా చేసుకున్నారు. కాని మోదీ ఇటలీ పర్యటనకు వచ్చినంతగా సోషల్ మీడియాలో ప్రచారం మిగతా దేశాల పర్యటన సమయంలో రాలేదు. దీనికి ప్రధాన కారణం ఆ దేశ ప్రధాని మెలోనీతో మోదీకి ఉన్న చక్కటి స్నేహ సంబంధాలే. మోదీ, మెలోనీ కలిసి దిగిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఒకే కార్లో ప్రయాణించడం.. రోమ్‌లోని చారిత్రక కొలోజియం సందర్శన.. మెలోడీ చాక్లెట్ ప్యాకెట్‌ను ఇటలీ ప్రధానికి మోదీ బహుమతిగా ఇవ్వడం ఇవన్నీ.. నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గతంలో వీరిద్దరూ కలిసిన సమయంలో 'మెలోడీ' హ్యాష్ ట్యాగ్‌తో ఫొటోలు వైరల్ అయ్యాయి.



# కులాలు, మతాలు, భాష, ప్రాంతాలకు అతీతమైన నాయకుడు 'ఎన్టీఆర్'..సిఎం రేవంత్ రెడ్డి

భారతదేశ ఉక్కు మహిళ ఇందిరా గాంధీ, తెలుగుజాతి గర్వించదగిన నాయకుడు ఎన్ టీ రామారావుల స్ఫూర్తితో రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న సంకల్పంతో ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

హైదరాబాద్ అమీర్‌పేట్, మైత్రివనం చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు గారి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ , ఇతర ప్రజాప్రతినిధులు సమక్షంలో ఈ కార్యక్రమం సాగింది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. "దేశ చరిత్రను ఎవరు చదవాలన్నా, స్ఫూర్తి పొందాలన్నా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారిని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ గారని, తెలుగుజాతి గర్వించదగిన నాయకుడు ఎన్టీఆర్ గారిని స్మరించుకోవాలి.." అంటూ ఆ మహానాయకులు అందించిన సేవలను ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ దేశం ఉన్నంత కాలం వారి కీర్తి ప్రతిష్టలు నిలబడుతాయన్నారు. నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడు ఎన్టీఆర్ కులాలు, మతాలు, భాషలకు అతీతులు అన్నారు. ఈ దారిలో ప్రయాణించే వారిలో స్ఫూర్తిని నింపడానికి ఈ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నాం. నాకు జీవితకాలం గుర్తుండిపోయే మధుర సంఘటన. తెలంగాణ నుంచి అనేక మంది నాయకులకు ఎన్టీఆర్ రాజకీయ భిక్ష పెట్టారు. ఇది ఎవరూ మరువలేని చరిత్ర" అని అన్నారు.


రాష్ట్రంలో 3.24 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. దానికి ఎన్టీఆర్ గారి 2 రూపాయలకే కిలోబియ్యం పథకం. ఎన్టీఆర్ అమలు చేసిన కూడు, గుడ్డ, నీడ నుంచి స్ఫూర్తితో అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నాం. ఎన్టీఆర్ అమలు చేసిన జనతా వస్త్రాల పథకం స్ఫూర్తిగా ఆడబిడ్డలకు సారెగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నాం.." అని పలు





పథకాలను ముఖ్యమంత్రి గారు ఉదహరించారు.

"ఇందిరమ్మ ఆశీర్వాదం, ఎన్టీఆర్ స్ఫూర్తి ప్రజాపాలనలో ప్రతిఫలిస్తుంది. ఇందిరమ్మ ఎంత ముఖ్యమో.. ఎన్టీఆర్ కూడా అంతే ముఖ్యం. వారిద్దరి కలయికనే ఈనాటి ప్రజాపాలన. వారి స్ఫూర్తితోనే అనేక కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తున్నాం" అని పేర్కొన్నారు



---



# కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్



కర్ణాటక రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ థావర్ చంద్ గెహ్లాత్ ఆయనతో ప్రమాణం చేయించారు. లోక్ భవన్ లోని గ్లాస్ హౌస్ లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్ద రామయ్య, కేరళ ముఖ్యమంత్రి శ్రీ సతీషన్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విభూ బఖ్రూ, ఇతర ఏఐసీసీ నాయకులు పాల్గొన్నారు. రాజ్యాంగం మినీ బుక్ చేతపట్టుకొని డీకే శివకుమార్ ప్రమాణం చేశారు. అంతకు ముందు వేదికపై నుంచి ప్రజలకు సాష్టాంగ నమస్కారం చేశారు. తన సీనియర్ అయిన మాజీ ముఖ్యమంత్రి సిద్ద రామయ్యను వేదికపైనే సత్కరించారు. జి. పరమేశ్వర్ ఉప ముఖ్యమంత్రిగా, మరో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో మాజీ ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య కుమారుడు యతీంద్ర , కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే ఉన్నారు.

# సరికొత్త చరిత్ర సృష్టించిన మహానాడు 2026 మహానాడు వేదికగా 21 తీర్మానాలు



తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక మైన తెలుగుదేశం పార్టీ మహానాడు 2026 సరికొత్త చరిత్ర సృష్టించింది. నరేంద్ర మోదీ పిలుపు మేరకు పొదుపులో భాగంగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన ఈ మహానాడు ప్రపంచానికి కొత్త మార్గం చూపించింది. 1875 క్లస్టర్లు, 12 దేశాల నుంచి వేలాది నాయకులు, కార్యకర్తలు వర్చువల్గా పాల్గొన్నారు. మొత్తం 24.5 లక్షల మంది వర్చువల్గా భాగస్వామ్యం అయి చరిత్రను తిరగ రాశారు. మహానాడు వేదికగా 21 తీర్మానాలు ప్రవేశపెట్టారు. వీటిలో స్వర్గీయ ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని కోరారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు అమలు చేస్తామని ప్రకటన చేశారు. ముసాయిదా తీర్మానాల పుస్తకంలో తెలుగుదేశం పార్టీ చరిత్ర, కార్యకర్తల పోరాటం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరంగా పొందుపరచారు. ఈ మహానాడులో 88 మంది కార్యకర్తలు, నాయకులు వివిధ తీర్మానాలపై ప్రసంగించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగట్టి.. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం ఎలా అడుగులు వేస్తోందో వివరించారు. గొడ్డలి పార్టీ అబద్ధాలు, అక్రమాలను ఎండగట్టారు. ఈ విజయం కేవలం మహానాడుతో ఆగకూడదని, ముసాయిదా తీర్మానాల్లోని ప్రతి అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకత్వం స్పష్టం చేసింది. బడుగు, బలహీన వర్గాలకు ప్రజా ప్రభుత్వం ఏమి చేస్తోందో వివరించాలని, అభివృద్ధిని అడ్డుకునే గొడ్డలి పార్టీ కుట్రలను బహిర్గతం చేయాలని పిలుపునిచ్చింది. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే అధినేతలుగా ఉంటారని, కార్యకర్తలే పార్టీ ఊపిరని, వారి సంక్షేమం తన బాధ్యత అని పార్టీ అధినేత స్పష్టం చేశారు. జెన్ జీ యువతకు గత ఐదేళ్లలో జగన్ పాలన రాష్ట్రాన్ని ఎలా నాశనం చేసిందో తెలియజేయాలని, మళ్లీ అలాంటి విధ్వంసం జరగకుండా చైతన్యం కల్పించాలని నిర్ణయించింది.



వర్చువల్ మహానాడు ట్రెండ్ సెట్టర్గా నిలిచిందని ముఖ్యమంత్రి, టీడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు తెలిపారు. ప్రతి మహానాడులో తీర్మానాలపై జోక్యం చేసుకునేవాడినని పేర్కొన్నారు. కానీ ఈసారి ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని మాత్రమే తీర్మానం చేశానని చెప్పారు. ప్రతి తీర్మానంపై 23 నెలల పాలనను విశ్లేషించారన్నారు. పార్టీ ఏం సాధించింది? భవిష్యత్తులో ఏం సాధిస్తుందని చెప్పారని వివరించారు. కార్యకర్తే అధినేత అనేది ఈ మహానాడులో అడుగడుగునా కనిపించిందని వెల్లడించారు. రామ్మోహన్ బాగా చదువుకున్నారని, రాజకీయాలు కూడా బాగా చేస్తున్నారని అభినందించారు. ఆకాశమే హద్దుగా కార్యకర్తలు ఎదిగే పరిస్థితి వస్తుందన్నారు. యువ నాయకులు ఒకరికొకరు పోటీ పడుతున్నారని, మిమ్మల్ని చూసిన తర్వాత తాను కూడా పోటీ పడాల్సి వస్తుందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి అన్నారు. తెలుగు జాతి కీర్తి కోసం ఆయన ఎంత ముందుకు వెళ్లినా ఆయన వెనుక నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎంత ఎక్కువ గాలి వస్తే గాలిపటం అంత పైకి ఎగురుతుంది, అలాగే ఎన్నో ఇబ్బందులు, అవరోధాలు ఎదుర్కొని ఎదిగిన నారా లోకేశ్ నాయకత్వంలో భవిష్యత్తులో పార్టీ మరింత రాటుదేలుతుందన్నారు. రాజకీయాల్లో పాత కాలపు క్షమించే ధోరణులు ఇప్పుడు ఉండవని, యువనాయకత్వంలో వ్యూహాలు చాలా పక్కాగా ఉంటాయని తెలిపారు. నర్సిరెడ్డి చెప్పిన ఇద్దరు రాజుల పిట్టకథ అందరినీ ఆకట్టుకుంది.

ఈ ఏడాది నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో ఇంధన పొదుపు గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో మహానాడును హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించాలని డిసైడ్ చేశారు. అందుకు తగ్గట్లే భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. వాస్తవానికి ఇలాంటి హైబ్రిడ్ విధానంలో రాజకీయ పార్టీ నిర్వహించే కార్యక్రమాలు తూతూ మంత్రంగా లేదంటే ఒక మొస్తరుగా మాత్రమే నిర్వహించే వీలు ఉంటుంది. అందుకు భిన్నంగా.. దీన్నో అవకాశంగా తీసుకొని.. రొటీన్ గా నిర్వహించే మహానాడుకు మించి.. క్యాడర్ లో సరికొత్త జోష్ ను నింపేలా ప్లాన్ చేసిన తీరు ఇప్పుడు కొత్త చరిత్రకు కారణమైంది. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. ప్రపంచంలో మరే రాజకీయ పార్టీ కూడా హైబ్రిడ్ విధానంలో ఇంతటి భారీ రాజకీయ సదస్సును నిర్వహించిన దాఖలాలు లేవు.





# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:16 June : 2026 Issue:1

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44




# ఐపీఎల్ 2026 విజేతగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB)

అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్లో గుజరాత్ టైటాన్స్ ను ఐదు వికెట్ల తేడాతో ఓడించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండోసారి టైటిల్‌ను కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది.గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన 155 పరుగుల లక్ష్యాన్ని ఆర్‌సీబీ 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. విరాట్ కోహ్లీ అజేయంగా 75 పరుగులు చేసి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించాడు కెప్టెన్ రజత్ పటిదార్ (Rajat Patidar) సారథ్యంలో ఆర్సీబీ ఐపీఎల్ 2026 విజేతగా నిలిచింది.

**యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి అవార్డుల పంట:**

మరోవైపు ఈ ఐపీఎల్ 2026 సీజన్ అవార్డుల వేడుకలో మాత్రం అందరి దృష్టిని ఆకర్షించిన పేరు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ. కేవలం 15 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2026 సీజన్‌ను తన పేరిట మార్చుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున అద్భుత ప్రదర్శన కనబరిచిన అతడు ఏకంగా ఐదు ప్రతిష్ఠాత్మక అవార్డులను గెలుచుకున్నాడు. రూ.40 లక్షల ప్రైజ్ మనీతో పాటు సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది సీజన్ అవార్డుతో టాటా సియెర్రా కారును కూడా సొంతం చేసుకున్నాడు. ఈ సీజన్‌లో 776 పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్‌ను గెలుచుకున్న వైభవ్, అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా కూడా నిలిచాడు. అంతేకాకుండా మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ (MVP), ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్, ఫాంటసీ కింగ్ ఆఫ్ ది సీజన్, సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది సీజన్ అవార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు.












# లాస్ ఏంజెల్స్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ఎన్‌ఆర్ఐ టీడీపీ లాస్ ఏంజెల్స్ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. సుమారు 150 మందికి పైగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రవాస తెలుగు ప్రజలు పాల్గొని ఎన్టీఆర్ గారి సేవలను స్మరించుకున్నారు.

ఎన్టీఆర్ గారి జయంతిని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, తెలుగుజాతి మనుగడ ఉన్నంతకాలం తెలుగుప్రజల హృదయాల్లో అన్న ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలచిపోతారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. లాస్ ఏంజల్స్ ఎన్ఆర్ఐ టిడిపి ఆధ్వర్యాన ఎన్టీఆర్ జయంతి, మినీ మహానాడు వేడుకలను లాస్ ఏంజిల్స్ ఆరంజ్ సిటీ తందూరి రెస్టారెంట్ లో ఘనంగా నిర్వహించారు. లాస్ ఏంజిల్స్ ఎన్ఆర్ఐ టిడిపి నాయకులు అట్లూరి శ్రీహరి, హేమకుమార్ గొట్టి, శ్రీధర్ సాతులూరి, వంశీ గరికపాటి, విష్ణు యలమంచి, ప్రతాప్ మెతరమిట్ట, సురేష్ అయినంపూడి, సురేష్ అంబటి, చందు గుత్తికొండ, శ్రీకాంత్ అత్తోటి, కిషోర్ గరికపాటి, వెంకట్ సుంకర, నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి జూమ్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోంది. వారి కృషివల్ల గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి భారీ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టును జులైలో ప్రధాని నరేంద్ర మోడీజీ చేతులమీదుగా ప్రారంభించబోతున్నాం. దీంతో ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారబోతోంది. రాష్ట్రంలో కొత్తగా మరో 7ఎయిర్ పోర్టులు రాబోతున్నాయి. విజయవాడ నుంచి సింగపూర్ కు ఇప్పటికే డైరక్ట్ సర్వీసులు ప్రారంభించాం, త్వరలోనే మలేషియా, హాంగ్ కాంగ్, గల్ఫ్ దేశాలకు కూడా నేరుగా సర్వీసులు ప్రారంభిస్తాం. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయంలో ఎన్ఆర్ఐ ల పాత్ర మరువలేనిది, మీ అందరి సహకారం, ఆశీర్వాదంతో 2029 ఎన్నికల్లో కూడా ఘన విజయం సాధిస్తామని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధి కోసం సిఎం చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ చేస్తున్న కృషికి ప్రవాసాంధ్రుల సహకారం అవసరం. ఏపిలో పెట్టుబడులకు ఆసక్తి ఉన్న ఎన్ఆర్ఐలకు ఎటువంటి సాయం కావాల్సి వచ్చినా తాను వారధిగా ఉంటానని చెప్పారు. తెలుగుదేశం జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్ మాట్లాడుతూ... గత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ఆర్ఐల సహకారంతో విజయ దుందుభి మోగించాం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మీవంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ప్రముఖ విశ్లేషకుడు తెలుగుదేశం అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ జయంతి, మినీ మహానాడు కార్యక్రమాలను ప్రపంచవ్యాప్తంగా చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. రాష్ట్రాభివృద్ధికి ఎన్ఆర్ ఐ లు సహకారం అవసరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో లాస్ ఏంజిల్స్ లోని టిడిపి అభిమానులు వేణుగోపాల్ జెట్టి, మధు బోడపాటి, రంగరావు నన్నపునేని, యార్లగడ్డ శ్రీనివాస్, మనోహర్ మద్దినేని, రమేష్ మంగా, వై.అనిల్ కుమార్, అచ్చయ్య చౌదరి, రవి పిన్నింటి , శ్రీకాంతి రామినేని , శ్రీకాంతి ఆమినేని,భారతి పెద్ది, వీరా వెంకట్సుధీర్ కోనేరు, వేణు గర్నేని, శివనాగ, మనోహర, నేతాజీ గుర్రం, సతీష్ యలవర్తి, సందీప్ నాయుడు రతినా, రాజ్య రావూరి, వై.విజయ్, వెంకట వాసిరెడ్డి, రూపేష్ నారా, మురళీకృష్ణ, రాహుల్ పోతిన, వి.శ్రీనివాస్, మురళీ స్వర్ణ, పి.రవికుమార్, కె.చిన్న, సి.ఆంజనేయులు, వెంకటప్రసాద్ కె, రవి చుండు సురేష్ కోటపాటి, ఎస్.అనిల్ కుమార్, పి.వెంకట్, భారత్ పొట్లూరి, నందన్ పొట్లూరి, సురేష్ కందేపు , సుమంత్ వైదన, వెంకట్ కొలనుపాక , ప్రశాంత్ అల్లాని, వెంకట్ కోరిపెల్ల, చందు పల్లెబోయిన తదితరులు, పాల్గొన్నారు.



# జర్మనిలో మినీ మహానాడు వేడుకలు

జర్మనిలో మినీ మహానాడు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఐర్లండ్ , నెదర్లాండ్, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ నుండి పెద్ద సంఖ్యలో ప్రవాసాంధ్రులు తరలివచ్చారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ,గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు హాజరయ్యారు. టిడిపి ఎన్నారై జర్మని విభాగం వెబ్ సైట్ ని ఆవిష్కరించారు. కుటుంబం కన్నా ప్రజలకే ఎన్టీఆర్ ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారని ఆయన కుమారుడుగా పుట్టడంతో తన అదృష్టం అని రామ కృష్ణ తెలిపారు. మాతృ భూమిని టిడిపిని మరిచిపోకుండా ప్రవాసాంధ్రులు వివిధ కార్యక్రమాలు నిర్వహించడంపై ఎమ్మెల్యే మాధవి హర్షం వ్యక్తం చేశారు. టిడిపి కార్యకర్తల పోరాట ఫలితంగా ఆంధ్రప్రదేశ్ లో జగన్ పాలన అంతం అయి రెండేళ్లు అయిందని మన్నవ సుబ్బారావు అన్నారు.

# అమెరికాలోని మిడిల్ టౌన్ లో ఘనంగా మినీ మహానాడు

ఎన్నారై టిడిపి విల్మింగ్టన్ నగర కమిటీ ఆధ్వర్యంలో డెలావేర్ లోని మిడిల్ టౌన్ లో మినీ మహానాడు, ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. నటుడుగా, రాజకీయ నాయకుడిగా నందమూరి తారక రామారావు సాధించిన విజయాలను తెలుగు భాషకు , తెలుగు వారికి గుర్తింపు తెచ్చిపెట్టిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందు తరాలకు అందించడమే ఎన్టీఆర్ కు ఘనమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సూపర్ 6 కార్యక్రమాలు రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులను వస్తున్నందుకు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ పొన్నగంటి , ఉపాధ్యక్షులు శ్రీధర్ బాబు ఆలూరు, శ్రీకాంత్ గూడూరు, హరిబాబు తుబాటి, కిశోర్ కూకలకుట్ల, సందీప్ వెంపరాల, సంగమేశ్వర పంచుమర్తి , కళ్యాణ్ నవాన మొదలైన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ లో మహానాడు వేడుకలు



అమరావతి నిర్మాణానికి ఎన్నారై లు సహకారం అందించాలని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. టిడిపి ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ లో నిర్వహించిన మహానాడు వేడుకలకు ఆయన హాజరయ్యారు. విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలను ఒకే వేదికపై తెచ్చిన ఘనత టిడిపిదే అన్నారు. రాష్ట్రంలో జరిగిన అన్యాయాలకు వ్యతిరేకంగా ఎన్నారై లు గతంలో  అందించిన మద్దతు పార్టీకి, తెలుగు ప్రజలకు ఎంతో బలాన్ని ఇచ్చిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి వేగంగా జరుగుతోంది అని ప్రధాని మోడీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రం పురోగతి సాధిస్తుందని చెప్పారు.



# ఖతార్‌లో ఘనంగా ఎన్టీఆర్ 104వ జయంతి వేడుకలు మరియు మినీ మహానాడు

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 104 వ జయంతి వేడుకలు, మినీ మహానాడు దోహాలో ఎన్నారై టిడిపి ఖతార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. నరేష్ మద్దిపోటి సారథ్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు భారీగా ప్రవాస తెలుగువారు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సభా ప్రాంగణం అంతా జై ఎన్టీఆర్ నినాదాల తో మారు మోగింది.  ఖతార్ లో తెలుగు సమాజం ఐక్యత తెలుగుదేశం పార్టీ పై అభిమానం ఈ సభ ద్వారా రుజువు అయిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ఏపీ గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హాజరయ్యారు. తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన నాయకుడు ఎన్టీఆర్ అని కీర్తించారు. ఎన్టీఆర్ 104 వ జయంతి సందర్భంగా మంత్రి ప్రత్యేక గీతాన్ని విడుదల చేయగా అది అందరినీ ఆకట్టుకుంది.

"మా తెలుగు తల్లికి మల్లెపూదండ" గీతంతో ప్రారంభమైన సభ దేశభక్తి, తెలుగు సంస్కృతి ప్రతిబింబించేలా సాగింది. చిన్నారుల కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎన్టీఆర్ పాత్రలను ప్రతిబింబిస్తూ నిర్వహించిన సోలో యాక్ట్స్‌కు ఘనమైన స్పందన లభించింది. సభలో భాగంగా పలు కీలక తీర్మానాలను ప్రవేశపెట్టారు. ముఖ్యంగా దోహా నుంచి విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం నగరాలకు త్వరితగతిన ప్రత్యక్ష విమాన సర్వీసులు ప్రారంభించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ తీర్మానం చేశారు. అలాగే గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న బ్లూ కాలర్ కార్మికులకు ఏపీఎన్ఆర్టీ సేవలను మరింత విస్తృతంగా అందించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు.



# బే ఏరియాలో ఎన్నారై టీడీపి (NRI TDP) ఆధ్వర్యంలో మహానాడు మరియు ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

బే ఏరియాలో ఎన్నారై టీడీపి ఆధ్వర్యంలో మహానాడుతో పాటు ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఎన్నారై టీడీపి నాయకుడు జయరాం కోమటి ఆధ్వర్యంలో మిల్పిటాస్ లోని బిర్యానీ జంక్షన్ (స్వాగత్)లో జరిగిన ఈ వేడుకలకు దాదాపు 100మందికిపైగా టిడిపి అభిమానులు హాజరయ్యారు. ఎన్టీఆర్‌కు అందరూ నివాళులు అర్పిస్తూ, ఆయన చేసిన సేవలను, నటనను గుర్తుకు తెచ్చుకున్నారు.

ఈ సందర్భంగా జయరాం కోమటి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నటుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీరామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించారని, ఆయన ఆశయాలను ప్రస్తుత ముఖ్యమంత్రి, టీడీపి జాతీయ నాయకుడు చంద్రబాబు నాయుడు కొనసాగిస్తూ వస్తున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి పయనింపజేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేష్ కూడా ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి మహానాడు ప్రారంభించిన టైములోనే ఇక్కడ కూడా ప్రారంభించడం సంతోషంగా ఉందని కూడా జయరాం కోమటి చెప్పారు. మహానాడు రెండవరోజు కూడా మెయిన్ స్క్రీన్ పై జయరాం కోమటి ఎన్నారైల భాగస్వామ్యంపై మాట్లాడనున్నారు

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ తో కొన్ని సినిమాల్లో నటించిన ప్రముఖ రంగస్థల నటుడు అక్కిరాజు సుందరరామకృష్ణ పాల్గొనడం హైలైట్‌గా నిలిచింది. ఆయన ఎన్టీఆర్ తో తనకు ఉన్న అనుభవాలను పంచుకున్నారు. పౌరాణిక పద్యాలను పాడి అందరినీ ఆకట్టుకున్నారు. 78 సంవత్సరాల వయస్సు ఉన్న ఆయన గతంలో జమునతో కలిసి శ్రీకృష్ణరాయబారం నాటకాలను వివిధ చోట్ల వేశారు.

ఎన్నారై టీడీపి నాయకుడు వెంకట్ కోగంటి ఈ వేడుకల నిర్వహణలో కీలకపాత్ర పోషించారు. ఈ సందర్భంగా చిన్నారులచేత కేక్ కట్ చేయించారు. తరువాత జూమ్ మీటింగ్ ద్వారా మెయిన్ మహానాడును వీక్షించారు.

ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తాడపనేని, విజయ్ గుమ్మడి, వీరు ఉప్పల, విజయ్ సాగర్ రెడ్డి, సీతారాం కొడాలి, అంబటి సతీష్, వాసు బండ్ల, భాస్కర్ అన్నె, సురేంద్ర కారుమంచి, శ్రీనివాస్ వల్లూరిపల్లి, జగదీష్ గింజుపల్లి, తెలుగు టైమ్స్ ఎడిటర్ సి.వి. సుబ్బారావు, శివ దువ్వూరు, హరి బొప్పూడి, రమేష్ మల్లారపు, నరహరి మార్నేని, ధీరజ్ కావూరి, అశోక్ మైనేని, కోన నరేంద్రనాథ్ రెడ్డి, మోహన్ మల్లంపాటి, వెంకట్ పరిమి, రవికిరణ్ ఆలేటి, రాఘవయ్య, రాజశేఖర్ పర్వతనేని, చంద్రశేఖర్ తిరుమలపుత్ర, రాంబాబు మానుకొండ, మోహన్ శ్రీకాంత్ పచవ, కళ్యాణ్ వీరపనేని, వీరబాబు పత్తిపాటి, లోకేష్, ధీరజ్ కావూరి, మురళీ, కృష్ణ చెరుకుళ్ళ, మునిరెడ్డి, శివ అద్దంకి, నవీన్ కొడాలి, అనిల్ రెడ్డి దప్పిలి, సుధీర్ నెల్లూరు, శ్రీనివాస్ వెలగపూడి, సురేష్ బాబు రాగలపల్లి, మధుసూదన్ రెడ్డివారి, బిల్ల భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు కూడా పాల్గొనడం విశేషం. సునీత రాయపనేని, శిరీష నెక్కలపూడి, విలేఖ్య వెనిగళ్ళ, శైలజ వెల్లంకి, ప్రభావతి కొప్పల్లి, మానస పరిమి, శ్రీదేవి శిరియాలు నెల్లూరి, దివ్య శ్రీ తదితర మహిళలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



# అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో ఘనంగా మినీ మహానాడు

అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ లో మినీ మహానాడు ఘనంగా జరిగింది. ప్రవాసాంధ్రుడు భాను మాగులురి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మాతృభూమి రుణం తీర్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని వారు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో యువత నైపుణ్యాన్ని పెంపొందించేందుకు సహకరిస్తామని , రాష్ట్రంలోని ప్రవాసాంధ్రుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని తీర్మానం చేసి ఆమోదించిచారు. సామాజిక న్యాయం సంక్షేమ రాజ్యన్ని స్థాపించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవాసాంధ్రులు యశస్వి బొద్దులురీ, సత్యనారాయణ మన్నే , జానకిరామ్ భోగినెని,రమేష్ అవిర్నేని తదితరులు పాల్గొన్నారు.






# బే ఏరియాలో ఎంపీ శ్రీభరత్ పర్యటన

బే ఏరియాలో తెలుగు ప్రముఖులు, భారతీయ వ్యాపారవేత్తలు, సాంకేతిక నిపుణులు, పెట్టుబడిదారులు, పరిశోధకులు, వైద్యులు, కమ్యూనిటీ నాయకులతో విశాఖ ఎంపీ మ-ంతుకుమిల్లి శ్రీభరత్ సమావేశమయ్యారు. నేటి ఏఐ, డీప్ టెక్నాలజీ యుగంలో ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఎన్ఆర్ ఐ లు ఆంధ్రప్రదేశ్, భారతదేశ అభివృద్ధికి ఎలా తోడ్పడగలరో ఈ సందర్భంగా చర్చించారు. ఈ చర్చలో ఇన్నోవేషన్, సంస్థల నిర్మాణం, గ్లోబల్ టాలెంట్‌ను భవిష్యత్‌కు సిద్ధమైన పాలనతో అనుసంధానం చేసే ఆంధ్రప్రదేశ్ సామ-ర్థ్యంపై దృష్టి సారించినట్లు చెప్పారు. గ్లోబల్ ఇండియన్ డయాస్పోరా బలం పెట్టుబడులకు మాత్రమే కాకుండా మెంటర్‌షిప్, జ్ఞాన భాగస్వామ్యం, అంతర్జాతీయ అనుభవం, అమలు సామర్థ్యంలోనూ ఉందని తెలిపారు. అలాగే, ఆంధ్రప్రదేశ్, భారతదేశానికి దీర్ఘకాలిక ప్రభావం కలిగించే కార్యక్రమాలపై దృష్టి అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత వ్యాపారవేత్తలు ప్రవీణ్ అక్కిరాజు (ఇన్‌సైట్ పార్ట్నర్స్), బీవీ జగదీష్ (కాజ్ వెంచర్స్), మురళి చిరాల (వెంచర్ డాక్), పద్మజ దాసరి (ఓపెన్‌ఏఐ), భారత తాకులపల్లి (ఎస్‌పిఓసీ బయో), రవి తేజ కన్నెగంటి (వెస్ట్‌బ్రిడ్జ్ క్యాపిటల్), నాగ శ్రీధర్ కటారు (ఘోస్ట్ సోషల్), రవి థాపర్ (అంబాసడర్, మాజీ దౌత్యవేత్త), అరుణ్ పెన్‌మెత్స (స్టార్మ్ వెంచర్స్), అనురాగ్ నల్లపాటి (షామ్‌రాక్ ఏఐ) పాల్గొన్నారు.

అమెరికా పర్యటనకు వెళ్లిన శ్రీభరత్ కాలిఫోర్నియాలోని మిల్పిటాస్ లో ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం ఆధ్వర్యాన నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి హాజరయ్యారు.



# స్కాట్లాండ్ లో ఘనంగా మినీ మహానాడు

టిడిపి ఎన్ఆర్ఐ విభాగం స్కాట్లాండ్ ఆధ్వర్యంలో మినీ మహానాడు ఘనంగా నిర్వహించారు. అప్ హాల్ కమ్యూనిటీ ఎడ్యుకేషన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున హాజరయ్యారు. కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకుడు టీడీ జనార్దన్ వర్చువల్‌గా ప్రసంగించారు. ప్రవాసాంధ్రులు టిడిపికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్ పోట్లురీ , డా. శ్రీకాంత్ లావు, రమేష్ గోల్కొండ తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్‌లో వైభవంగా వాసవి జయంతి



సింగపూర్: వాసవి క్లబ్ మెర్లియన్ సింగపూర్ (VCMS) ఆధ్వర్యంలో వాసవి జయంతి పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. సింగపూర్ లోని అత్యంత పురాతన మరియమ్మన్ దేవాలయంలో సుమారు 500 మంది ఆర్య వైశ్యులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వాసవి జయంతి పూజలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా అలరించాయి. కన్యా పూజతో మొదలై సుమారు 200 మంది మహిళలు అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం అమ్మ వారి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలిసారిగా వీసిఎంయస్( ఎజమీా) ఆధ్వర్యంలో ఆర్య వైశ్యుల కోసం ఒక వివాహ వేదికను ఏర్పాటు చేశారు. గోకవరపు లీల- సూర్య ప్రకాష్, బచ్చు కిరణ్మయి- ప్రసాద్, సుమలత - గోపి కిషోర్, ముక్కు సుకన్య - ఇంద్రయ్య, మంచికంటి స్వప్న- శ్రీధర్, సంకిరెడ్డిపల్లి రాగిణి- విక్రమ్, కర్ణాటి శేష - శ్రీనివాస్ రావు, దిన్నేపల్లి సుజాత- సురేష్, మోహిని లతా- రమేష్, పుల్లరి మైత్రి- శ్రీకాంత్, ఇమ్మడి శెట్టి అరుణ- వంశీ కృష్ణ, నారాయణమ్ అలేఖ్యా - జానకిరామ్, పులవర్తి లక్ష్మి- నాగ సురేష్, తీగల సహన- సందీప్, కోరుకొండ అపర్ణ- రవి కుమార్, నంబురి వెంకట శ్రీనివాసరావు- విజయ, మాడిశెట్టి సరిత- రామ్ శెట్టి తదితర ఉభయ దాతలు అమ్మవారికి విశేష పూజలు చేశారు. వాసవి క్లబ్ మెర్లియన్ సింగపూర్ సీనియర్ కమిటీ సభ్యుడైన ముక్కా కిశోర్ ఆధ్వర్యంలో వాసవీ జయంతి వైభవంగా జరిగింది. కమిటీ సభ్యులైన పబ్బతి మురళి కృష్ణ, సుమన్ రాయల, కటకం మార్తండ, స్వప్న మంచికంట , జయ కుమార్, వినయ్ బంటుర్, మకేష్ భూపతి, శివ కిషన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంత వైభవంగా జరగడానికి సహకరించిన ఉభయ దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఆర్య వైశ్యునికి వాసవి సేవాదల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.



# న్యూయార్క్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



న్యూయార్క్ తెలంగాణ తెలుగు అసోసియేషన్ (నైటా) ఆధ్వర్యంలో బేత్ పేజ్ కమయనిటీ సెంటర్‌లో నిర్వహించారు. ఎన్నారై ప్రముఖులు డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి, వెంకట్ మారోజు, నారాయణస్వామి తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పాటైన తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామని నైటా అధ్యక్షులు రవీందర్ కోడెల పేర్కొన్నారు. వేడుకల్లో మిమిక్రీ కళాకారుడు రమేష్, గాయకుడు అద్వైత్ బొందుగుల తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అశోక్ చింతకుంట వేసిన కొమరం భీమ్ ఏకపాత్రాభినయం అలరించింది. చిన్నారుల ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో ప్రవాస తెలంగాణవాసులు హాజరయ్యారు.




# న్యూజిలాండ్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ ఆధ్వర్యంలో ఆక్లాండ్ నగరంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. న్యూజిలాండ్ భారత కౌన్సిల్ జనరల్ మోహన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు సుమారు వెయ్యి మంది తెలంగాణ కుటుంబాలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఆత్మార్పణం చేసుకున్న అమరవీరులకు నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం ప్రముఖ సంగీత దర్శకుడు గాయకుడు వందేమాతరం శ్రీనివాస్, గాయని గాయకులు మేఘన, సుస్వర తారంగ్ తెలంగాణ ఉద్యమ పాటలు; సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. జై తెలంగాణ నినాదాలతో హోరెత్తిచారు .ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ కోదూరి ఆహ్వానితులను సన్మానించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ బాల, పూర్వ మాజీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి తో పాటు ప్రవాస ప్రముఖులు రోహిత్, దయానంద్, జగదీశ్వర్ రెడ్డి, విజేత, మధు, వర్ష, స్వాతి, కావ్య, కిరణ్ మయి, పద్మ; విశ్వనాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక సంఘం (TCA) ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తెలంగాణ సాంస్కృతిక సంఘం (TCA) ఆధ్వర్యంలో వేసవి వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ సభ్యులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు ఒక చోట చేరి వేడుకలు విజయవంతంగా నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రత్యేకంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఇంటి వద్ద నుండి తెచ్చిన వంటకాలను అందరికీ పంచుకున్నారు. హైదరాబాద్ వంటకాల విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆట పాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టీసీఏ సౌత్ బే ప్రతినిధి ఆంజనేయులు, పి. గోపి కృష్ణ, జి శ్రీధర్, సౌత్ బే వాలంటీర్స్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. టీసీఏ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ధనంజయ్ బి, శ్రీనివాస్ జి, మహిపాల్ ఏ, వినయ్ ఎం, సాగర్ కె, గోపి కృష్ణ జి, ఆంజనేయులు పి, శ్రీధర్ జి, విజయ్ సి, అడ్వజరీ కమిటీ సభ్యులు వాలంటీర్స్ ను అభినందించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన స్పాన్సర్లకు , ఇతర దాతలకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ వేడుకల్లో పాల్గొని మద్దతు తెలిపిన ఏఐఏ, క్యూ పర్టీనో సిటీ కౌన్సిల్, ఖుఘఖు, పాఠశాల వంటి ఇతర కమ్యూనిటీ సంస్థలకు కూడా టీసీఏ ధన్యవాదాలు తెలిపింది.






# రాజ్ అల్లాడ అధ్యక్షుడిగా NATS నూతన కార్యవర్గం

ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (NATS) 2026-2028 కి గాను, తన నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ)ని ప్రకటించింది. చీఫ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, సంస్థను మరింత అభివృద్ధి దిశగా నడిపించేందుకు, సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు మరియు సభ్యులతో అనుబంధాన్ని బలోపేతం చేయేందుకు రాజ్ అల్లాడాను అధ్యక్షుడిగా ఎన్నుకుంది.

అనుభవం, యువ నాయకత్వం, సేవా దృక్పథం కలగలిసిన ఈ నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా రాజ్ అల్లాడ, వైస్ ప్రెసిడెంట్ (ప్రోగ్రామ్స్)గా రాజేష్ కంద్రు, వైస్ ప్రెసిడెంట్ (ఫైనాన్స్ అండ్ మార్కెటింగ్)గా అనుదీప్ అర్లా, వైస్ ప్రెసిడెంట్ (సర్వీసెస్)గా రాజ్యలక్ష్మి చిలుకూరి, కార్యదర్శిగా సుధీర్ మిక్కిలినేని, ఖజాంచీగా రామ్ నరేష్ కొమ్మనబోయిన, జాయింట్ సెక్రటరీగా భాను లంక, జాయింట్ ట్రెజరర్‌గా వెంకట సాకమూరి బాధ్యతలు చేపట్టనున్నారు. వీరందరూ తమ తమ రంగాల్లో విశేష అనుభవంతో పాటు చీఫ్ పట్ల అంకితభావంతో పనిచేస్తూ సంస్థ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లనున్నారు.



# జూలై 17 నుంచి 19 వరకు టిటిఎ మహాసభలు

అమెరికాలో తెలంగాణ అసోసియేషన్లలో పెద్దదైన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఎ) మహాసభలు ఛార్లెట్ నగరంలో జూలై 17 నుండి 19 వరకు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ మహాసభలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, యువత మరియు మహిళలకు సంబంధించిన కార్యక్రమాలు, సాహిత్య గోష్టులు, బిజినెస్ సెమినార్లు, సి.ఎమ్.ఇ సెమినార్‌లు,ఆధ్యాత్మిక సమావేశాలు మరియు వివాహ పరిచయ కార్యక్రమాలు ఉండబోతున్నాయి. మన సాంప్రదాయాల గొప్పదనాన్ని, ప్రతిభను మరియు సమాజ ఐక్యతను మొదటిసారిగా షార్లెట్ నగరానికి టిటిఎ నాయకులు తీసుకువస్తున్నారు. మన వారసత్వాన్ని పండుగలా జరుపుకోవడానికి, సరికొత్త పరిచయాలను ఏర్పరచుకోవడానికి ఈ చారిత్రాత్మక కన్వెన్షన్‌లో అందరూ భాగస్వాములు కావాలని టీటీఏ నాయకులు కోరుతున్నారు. ఈ భారీ ఈవెంట్‌కు ఫస్ట్ ఇన్ఫ్రా సంస్థ గ్రాండ్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. ఈ కన్వెన్షన్‌కు ప్రవీణ్ చింతా కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. పరంపర బృందం, సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ , ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి తదితరులతో పాటు పలువురు ప్రముఖులు, మ్యూజిక్ ట్రూప్స్ ఈ వేడుకలకు హాజరుకానున్నారు.



'టి.టి.ఎ యూత్ బ్యాంక్వెట్' మరియు 'యూత్ ఇన్నోవేషన్ ఛాలెంజ్' కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.ఇందులో రసవత్తరమైన సంగీతం, లైవ్ వినోద కార్యక్రమాలు. ఇంటరాక్టివ్ నాస్కార్ సిమ్యులేషన్స్. హై-ఎనర్జీ డ్యాన్స్ ఫ్లోర్, రుచికరమైన విందు భోజనం. ప్రత్యేక అతిథులతో 'మీట్ అండ్ గ్రీట్' వంటి కార్యక్రమాలు ఉంటాయి. వినూత్న ఆలోచనలు, సృజనాత్మకత కలిగిన 12 నుండి 18 సంవత్సరాల లోపు విద్యార్థుల కోసం ప్రముఖ వ్యాపార ప్రదర్శన 'షార్క్ ట్యాంక్' తరహాలో 'యూత్ ఇన్నోవేషన్ ఛాలెంజ్' పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి భారీ నగదు బహుమతులతో పాటు, ఇంటర్న్‌షిప్ చేసే సువర్ణావకాశం లభించనుంది. బిజినెస్ ఫోరమ్‌లో ఐమాక్ డెన్వర్ సీఓ, ప్రెసిడెంట్, ప్రముఖ శాస్త్రవేత్త , నోబెల్ ప్రైజ్ నామినీ డా.ఎం.ఎస్.రెడ్డి ముఖ్య వక్తగా హాజరుకానున్నారు. నూతన వధూవరుల పరిచయాల కోసం 'మూడు ముళ్ల అనుబంధం… టీటీఏ మ్యాట్రిమోనీ తో ఆరంభం' అనే నినాదంతో ప్రత్యేక 'మ్యాట్రిమోనీ మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఈ వేడుకల్లో భాగంగా జులై 19న తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో 'శ్రీ శ్రీనివాస కళ్యాణం' అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. తిరుమల నుండి ప్రత్యేకంగా విచ్చేసిన అర్చకులు, ఉత్సవ మూర్తుల సమక్షంలో ఈ కళ్యాణోత్సవం జరగనుంది అలాగే అందాల పోటీలను కూడా నిర్వహిస్తున్నారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి గౌరవించేందుకు అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ పేరుతో నామినేషన్లను ఆహ్వానిస్తున్నారు. బిజినెస్, ఐటీ, సైన్స్, మెడిసిన్ కమ్యూనిటీ సర్వీస్ వంటి విభాగాల్లో ఈ పురస్కారాలను అందజేస్తారు. దీనితో పాటు ప్రతిష్టాత్మకమైన టీటీఏ ఎక్సలెన్స్ అవార్డ్ కూడా ప్రధానం చేయనున్నారు. సాహిత్య రంగంలో ఆసక్తి ఉన్న వారి కోసం లిటరేచర్ ఎక్సలెన్స్ కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో భాగంగా గెలుపొందిన కథలు, వ్యాసాలు కవితలను టీటీఏ సావనీర్ 2026లో ప్రచురిస్తారు. ఈ పోటీలకు తమ రచనలను పంపడానికి 2026 మే 20 ఆఖరి తేదీగా నిర్ణయించారు. విజేతలకు నగదు బహుమతులు కూడా అందజేస్తారు. మహాసభల్లో భాగంగా నిర్వహించే కల్చరల్ ప్రోగ్రామ్స్ కోసం ప్రతిభావంతులైన వ్యక్తులు బృందాలను టీటీఏ కల్చరల్ కమిటీ ఆహ్వానిస్తోంది.
















# అమెరికాలోని డల్లాస్ లో ఏపీ ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి జయరాం కోమటికి ఘన సత్కారం




అమెరికాలోని డల్లాస్ నగరంలో టిడిపి ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జయరాం కోమటి ని ఘనంగా సత్కరించారు. ప్రభుత్వానికి ప్రవాసాంధ్రులకు వారధిలా పనిచేస్తానని జయరాం కోమటి తెలిపారు. మాతృభూమి రుణం తీర్చుకోవడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు,రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రవాసాంధ్రులకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి జయరాం కోమటి అని అమెరికాలోని తెలుగు వారి అందరికీ పరిచయమైన, అందుబాటులో ఉండే వ్యక్తి జయరాం కోమటి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గుళ్ళపల్లి, కే సి చేకూరి, సుధీర్ చింతమనేని తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.




# డెలావేర్ వ్యాలీలో ఆటా మహాసభల ప్రచారకార్యక్రమాలు

డెలావేర్ వ్యాలీ ఆటా టీం ఆధ్వర్యంలో ఇటీవల బోర్డు సమావేశం మరియు నిధుల సేకరణ ప్రచార కార్యక్రమాలను డెలావేర్‌లోని విల్మింగ్టన్ నగరంలో గల 'డబుల్‌ట్రీ బై హిల్టన్' వేదికగా విజయవంతంగా నిర్వహించారు. ఈ రెండు రోజుల సమావేశంలో కమ్యూనిటీ నాయకులు, బోర్డు సభ్యులు, వాలంటీర్లు, దాతలు మరియు మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని ఒక చిరస్మరణీయమైన వేడుకగా మార్చారు. ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా ఐక్యత, కలుపుగోలుతనం మరియు సమాజ సేవపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సంస్థను సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నారు. 2026 జూలై 31 నుండి ఆగస్టు 2 వరకు మేరీల్యాండ్‌లోని బాల్టిమోర్‌లో జరగబోయే 19వ ఆటా కాన్ఫరెన్స్ మరియు యూత్ కన్వెన్షన్ కోసం అన్ని కాన్ఫరెన్స్ కమిటీలు తమ అప్‌డేట్‌లను, ప్రణాళికలను ఈ సమావేశంలో సమర్పించాయి.

డెలావేర్, పెన్సిల్వేనియా ఆటా కమ్యూనిటీలలోని బలమైన ఐక్యత మరియు మద్దతును ఈ ఈవెంట్ ప్రతిబింబించింది. ఆటా మాజీ అధ్యక్షుడు పరమేష్ భీంరెడ్డి, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ రాజు కాకర్ల, స్థానిక కోఆర్డినేటర్లు అరుణ్ రుద్ర, వేణుగోపాల్ రెడ్డి కొమటిరెడ్డి, కిరణ్ ఆల, హను తిరుమల, సతీష్ బండ, రమణ కోత, వేణు బండి, అనిల్ సుదామల్ల, ప్రమోద్ సంగని, వంశీ యం మధు నల్ల, రాజేష్ కొంకీస, నరేన్ ఆకుల, రవీందర్ గట్ల మరియు ఇతర స్థానిక బృందంతో కూడిన ఆటా డెలావేర్ వ్యాలీ టీమ్.. ఈ కార్యక్రమ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ, ప్రత్యేకంగా డెలావేర్, పెన్సిల్వేనియా ఆటా టీమ్‌లు, వాలంటీర్లు, దాతలు, మద్దతుదారులు మరియు కమ్యూనిటీ భాగస్వాములకు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

**సాహిత్య పోటీల నిర్వహణ**

అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా 2026 జులై 31 నుండి ఆగస్టు 2 వరకు జరగనున్న "19వ ఆటా కాన్ఫరెన్స్, యూత్ కన్వెన్షన్" సందర్భంగా అమెరికా తెలుగు సంఘం సాహిత్య విభాగం ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక సాహిత్య పోటీల నిర్వహణకు పూనుకుంది. నవలల పోటీల మొత్తం బహుమతుల విలువ 2 లక్షల రూపాయలు. నవలల నేపథ్యం ప్రపంచంలో ఎక్కడిదైనా కావచ్చు, కానీ అది తెలుగువారి జీవితానికి సంబంధించినదై ఉండాలి. అచ్చులో కనీసం 150 పేజీలైనా ఉండాలి. రచనలు సొంతమైనవి, అనువాదాలు కానివి ఇదివరకు ఎక్కడా ప్రచురితం కానివై ఉండాలి. నవల ప్రతి మీద రచయిత పేరు ఉండకూడదు (పూర్తి వివరాలు ఈమెయిల్ లో విడిగా రాయాలి). బహుమతి పొందిన నవలలను ప్రచురించే హక్కు 'ఆటా' సంస్థకు ఉంటుంది.

**కథలు, కవితల రూపంలో**

సాహిత్య పోటీల నిర్వహణఈ విభాగం కేవలం అమెరికాలో నివసిస్తున్న వారికి మాత్రమే అవకాశం కల్పిస్తోంది. సప్త సముద్రాలు దాటినా తమ గుండె లోతుల్లోని భావాలను, సృజనాత్మకతను కథలు, కవితల రూపంలో వెలిబుచ్చాలను కునే ప్రవాస తెలుగు రచయితలకు ఇది ఒక అపూర్వ వేదిక. నవలలు, కథలు కవితలు పంపడానికి 2026 జూన్ 30 ఆఖరి తేదీగా నిర్ణయించారు. ఈ సాహిత్య యజ్ఞాన్ని ఆటా సాహిత్య కమిటీ చైర్మన్ వేణు నక్షత్రం, కో-చైర్స్ సూర్య నంపల్లి, రాజ్‌కుమార్ సలహాదారులు జయదేవ్ మెట్టుపల్లి, ప్రకాష్ తిమ్మాపురం, రాజేశ్వర్ రావు టేక్మల్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ఈ మహాసభల విజయవంతం కోసం ఆటా ప్రెసిడెంట్ జయంత్ చల్లా, కన్వీనర్ శ్రీధర్ బనాలా, కోఆర్డినేటర్ రవి చల్లా, నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేముల తదితర కోర్ కమిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

**'ఆటా' అందాల పోటీలు..**

అమెరికాలోని తెలుగు లోగిళ్లలో అందాల సందడి మొదలుకానుంది. ప్రతిష్ఠాత్మక అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) నిర్వహిస్తున్న 19వ మహాసభల్లో భాగంగా 'ఆటా పేజెంట్ 2026' పోటీలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో జూలై 31 నుండి ఆగస్టు 2 వరకు జరగనున్న ఈ మహాసభలు, మన తెలుగు అందాలకు, ప్రతిభకు అంతర్జాతీయ వేదికను అందించనున్నాయి. అట్లాంటా, ఆస్టిన్, చికాగో, డల్లాస్, డెట్రాయిట్, DTI/MD/VA, లాస్ ఏంజిల్స్, నాష్విల్లే, న్యూజెర్సీ, ఓర్లాండో, ఫినిక్స్, ఫిలడెల్ఫియా, రాలీ వంటి నగరాల నుంచి అభ్యర్థులు పాల్గొనే ఈ పోటీలను మొత్తం ఐదు విభిన్న విభాగాల్లో నిర్వహిస్తున్నారు. 13 నుండి 16 ఏళ్ల వయస్సు ఉన్నవారికోసం మిస్ టీన్ ఆటా పోటీలను, 17 ఏళ్లు పైబడిన యువతుల కోసం మిస్ ఆటా పోటీలు, 13 నుంచి 17 ఏళ్ళ పై బడిన యువకులకోసం మిస్టర్ ఆటా, 21 ఏళ్లు పైబడిన వివాహిత మహిళల కోసం మిసెస్ ఆటా పేరుతో పోటీలను ఏర్పాటు చేశారు.

# మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (MATA) 2వ కన్వెన్షన్ కు భారీ ఏర్పాట్లు


మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ రెండో మహాసభలు జూన్ 19, 20 తేదీల్లో గ్రేటర్ ఫిలడెల్ఫియా ఎక్స్‌పో సెంటర్‌లో అత్యంత వైభవంగా జరగనున్నాయి. మహాసభకు ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటి, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి జయప్రద గారు హాజరుకానున్నారు. అదేవిధంగా ప్రముఖ వ్యాఖ్యాత సుమ కనకాల, గాయని సమీరా భారద్వాజ్, నటి ఐశ్వర్య రాజేష్, రీటా, నిఖిల్, అలి, రామచారి, స్వాతి రెడ్డి తదితర సినీ, టెలివిజన్ ప్రముఖులు పాల్గొననున్నారు. వినోద కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ గాయకుడు రామ్ మిరియాల ప్రత్యేక సంగీత విభావరితో ప్రేక్షకులను అలరించనుండగా, సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగే గ్రాండ్ ఫినాలే కాన్సర్ట్ మహాసభకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. అదేవిధంగా భద్రాచల శ్రీ సీతారామ కళ్యాణం, యూత్ ఫోరం, పొలిటికల్ ఫోరం, బిజినెస్ ఫోరం, లీగల్ ఫోరం, సీఎంఈ సెషన్లు, అలుమ్నీ సమావేశాలు, మ్యాట్రిమోనీ ఫోరం, ఏఐ హ్యాకథాన్, మాటా సింగింగ్ స్టార్ పోటీలు మరియు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు అమెరికాలోని వివిధ రాష్ట్రాల నుంచి తెలుగువారు హాజరవుతారని నిర్వాహకులు చెప్పారు.



# ఆటా మహాసభలకు ముఖ్యమంత్రి రేవంత్‌కు ఆహ్వానం



మేరీల్యాండ్ లో నిర్వహించనున్న 19వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆటా తెలుగు మహాసభలకు రావాల్సిందిగా తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని ఆటా నాయకులు స్వయంగా కలిసి ఆహ్వానించారు. 2026 జూలై 31 నుండి ఆగస్టు 2 వరకు ఈ మహాసభలకు జరగనున్నాయి. ఈ మహాసభలకు అమెరికా నలుమూలల నుంచి, భారత్ నుంచి పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ మహాసభలను పురస్కరించుకుని ఆటా నాయకులు హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు ఆటా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా మహాసభల గురించి వివరించి ఈ మహాసభలకు అమెరికా స్థానిక గవర్నర్ లు, పలువురు నేతలు కూడా పాల్గొంటారని తెలిపారు. అలాగే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఎన్నారైలు దత్తత అంశంపై నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేముల సీఎంకు వివరించారు. సీఎం హోదాలో ఆటా సభలకు హాజరు కావాలని కాన్ఫరెన్స్ కోఆర్డినేటర్ తిరుమల రెడ్డి ముఖ్యమంత్రిని కోరారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సీఎం ని కలిసిన వారిలో అమెరికన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు జయంత్ చల్లా, నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేముల, కాన్ఫరెన్స్ కోఆర్డినేటర్ తిరుమల రెడ్డి, ఈశ్వర్ రెడ్డి బండా, ప్రవీణ్ పాల్ రెడ్డి ఉన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆటా ఆహ్వానం

అమెరికా తెలుగు సంఘం (ఆటా) నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును బాల్టిమోర్‌లో జరగనున్న 19వ ఆటా మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా, మాజీ అధ్యక్షుడు భువనేష్ బూజాల, కాన్ఫరెన్స్ నేషనల్ డైరెక్టర్ శరత్ వేముల, కాన్ఫరెన్స్ లోకల్ కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి మ- ంనుకుంట్ల చంద్రబాబును కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా తెలుగు సమాజం సాధిస్తున్న అద్భుతమైన విజయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. వ్యాపార, సాంకేతిక, ప్రజా సేవా రంగాలలో తెలుగువారు మరింతగా రాణించి, ప్రపంచంలోనే అత్యుత్తమ గ్లోబల్ కమ్యూనిటీగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆటా మహాసభలకు తనను ఆహ్వానించినందుకు ఆటా నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి, కాన్ఫరెన్స్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. తన షెడ్యూల్‌ను బట్టి ఈ మహాసభలకు హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా ఆటా మహిళాదినోత్సవం



అమెరికా తెలుగు సంఘం (ఆటా) ఆధ్వర్యంలో మిల్వాకీ, విస్కాన్సిన్ లో 2026 మహిళా దినోత్సవం, ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. 350కి పైగా మంది పాల్గొన్నారు. పూజారి శ్రవణ్ వూరుమడ్ల గారు ఉగాది పంచాంగం చదివి, నూతన సంవత్సర రాశి ఫలాలూ వివరించారు. ఆరోగ్యంగా, సంతోషంగా జీవించడానికి పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలు లను మరియు జీవన విధానాలను డాక్టర్ అశ్వని గుండెల్లి గారు చాలా చక్కగా వరించారు. చాలా మంది మహిళలు ఇంటి వద్ద ఉగాది పచ్చడిని తయారు చేసి, రుచికరమైన ఉగాది పచ్చడి పోటీలలో పాల్గొనడానికి కార్యక్రమానికి తీసుకువచ్చారు. రీజినల్ కోఆర్డినేటర్లు సింధు నేతి మరియు సంతోషి వల్లూరి ఆధ్వర్యంలో పిల్లలు నృత్యాలు మరియు మన సంప్రదాయ నాటికలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం మొత్తంలో 'బాల రామాయణం' నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో దాదాపు 20 మందికి పైగా పిల్లలు పాల్గొన్నారు; ఈ ప్రదర్శన కోసం గత నెల రోజులుగా సునీత గారు మరియు ప్రసాద్ యల్లపు గారు పిల్లలకు చక్కటి శిక్షణ ఇచ్చారు. వచ్చిన వారందరికీ భోజనం ఏర్పాట్లు చేయడం జరిగింది. .సంప్రదాయబద్ధమైన, రకరకాల రుచికరమైన మన తెలుగు వంటకాలు అందించినందుకు గాను, హైదరాబాద్ హౌస్ రెస్టారెంట్ యాజమాన్యానికి రీజినల్ డైరెక్టర్ పోలిరెడ్డి గంట మరియు రీజినల్ కోఆర్డినేటర్ జయంత్ పారా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నృత్యం మరియు నాటిక ప్రదర్శన లో పాల్గొన్న వారి సర్టిఫికేట్‌ను సత్య కర్రి గారు, జగదీష్ బాదం గారు, మహేష్ బేల గారు ,ఉత్కర్ష్ రెడ్డి గారు, వివేకానంద్ కొమ్మినేని గారు, రాజా బాబు నేతి గారు, సురేష్ బెస్టా గారు పంపిణీ చేసారు. రీజినల్ అడ్వైజర్ చంద్ర మౌళి గారు రీజనల్ కోఆర్డినేటర్స్ వెంకట్ జాలరి మరియు కరుణాకర్ రెడ్డి, స్పాన్సర్లందరికీ ధన్యవాదాలు తెలియజేసారు.






# తానా (TANA) మిడ్ అట్లాంటిక్ బ్లడ్ డ్రైవ్ కు విశేష స్పందన

ప్రముఖ నటుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు గారి (ఎన్టీఆర్) 103వ జయంతిని పురస్కరించుకుని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ టీము నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి ప్రారంభించి మాట్లాడారు. ప్రాణాలను కాపాడే ఈ గొప్ప కార్యక్రమానికి 40 మందికి పైగా దాతలు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. రక్తదానం గొప్పతనాన్ని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు తానా మిడ్-అట్లాంటిక్ బృందాన్ని, మిడ్ అట్లాంటిక్ రీజినల్ రిప్రజంటేటివ్ ఫణి కంతేటిని, స్వచ్ఛంద సేవకులను మరియు దాతలను ఆయన అభినందించారు. అలాగే, 50 సార్లకు పైగా రక్తదానం చేసి అరుదైన మైలురాయిని అందుకున్న రంజిత్ కోమటిని ప్రత్యేకంగా అభినందించడంతోపాటు ఘనంగా సత్కరించారు.

తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి కూడా టీమ్ సేవను ప్రత్యేకంగా ప్రశంసించారు. మే 31వ తేదీన ఎక్స్టాన్ లో మిడ్ అట్లాంటిక్ టీము నిర్వహించిన బ్లడ్ డ్రైవ్ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. ఈ బ్లడ్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎంతోమంది ముందుకు వచ్చారు. వారిలో మొదటిసారి రక్తదానం చేస్తున్నవారు కూడా ఉన్నారు. కాగా ఈ కార్యక్రమానికి వేదికను ఉచితంగా అందించిన వేణు సంగనికి, కార్యక్రమ నిర్వహణకు తోడ్పాటును అందించిన బ్లడ్ బ్యాంక్ ఆఫ్ డెల్మార్వా బృందానికి తానా నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి గ్రాండ్ స్పాన్సర్ గా స్ప్రూస్ ఇన్ఫోటెక్ వ్యవహరించింది. ప్రీమియం స్పాన్సర్‌గా టెస్లా రియాల్టీ గ్రూపు, తనిష్క్ యుఎసఎ, చు ఫైనాన్షియల్ సర్వీసెస్, ఓక్వున్, స్ప్రింగ్ ఈగిల్స్, రియల్ ప్రాపర్టీ మేనెజ్ మెంట్ వారణాసి కంపెనీలు కూడా ఈ కార్యక్రమానికి స్పాన్సర్లుగా వ్యవహరించాయి.

ఈ కార్యక్రమంలో సురేష్ యలమంచి, భవాని క్రొత్తపల్లి, శైలజ కస్తూరి, సరోజ పావులూరి, విశ్వనాథ్ కోగంటి, రంజిత్ మామిడి, శ్రీధర్ సాదినేని, శ్రీనివాస్ అబ్బూరి, హరి, గౌరి కర్రోతు, నాగరాజ్, కోటి యాగంటి, శ్రీకాంత్ గుడూరు, ప్రసాద్ కునారపు, రమణ కోత, మధు నల్ల పాల్గొన్నారు.




# రైతులకు తానా సేవ ప్రశంసనీయం...

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అధ్యక్షుడు నరేన్ కొడాలి, తానా ఈవీపీ శ్రీనివాస్ లావు నాయకత్వంలో గుడివాడ రైతులకు తానా ట్రెజరర్ కసుకుర్తి రాజా సౌజన్యంతో, ఎమ్మెల్యే రాము సహకారంతో రూ. 25 లక్షల రూపాయల విలువైన సహాయాన్ని అందించారు. పి-4 కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దాదాపు 700 టార్పలిన్లు,100 చార్జింగ్ స్ప్రేయర్లు పంపిణీ చేశారు. రైతు కోసం కార్యక్రమంలో భాగంగా, ట్రెజరర్ కసుకుర్తి రాజా సౌజన్యంతో, ఎమ్మెల్యే రాము సహకారంతో గుడివాడ నియోజకవర్గ రైతులకు స్ప్రేయర్లు, టార్పలిన్లు పంపిణీ కార్యక్రమం గుడివాడ మార్కెట్ యార్డ్ లో ఘనంగా జరిగింది. రూ. 25 లక్షల వ్యయంతో సమకూర్చిన 700 టార్పలిన్లు, 100 చార్జింగ్ స్ప్రేయర్లను వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రైతులకు అందజేశారు. ముందుగా రైతులకు అందించే స్ప్రేయర్లు, టార్పలిన్లను రైతులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ దేశం మీద ప్రేమతో గొప్ప కార్యక్రమాలు చేసే సంస్థ తానా అని కొనియాడారు. రైతు కుటుంబంలో పుట్టి వేలాది మంది రైతులకు సహాయం అందిస్తున్న తానా ట్రజరర్ రాజాకసుకుర్తి గొప్ప వ్యక్తి అన్నారు. రైతన్నలకు మేలు చేసే కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని, రైతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. వరదల సమయంలో రైతులకు అండగా నిలిచామని, కాలువల అభివృద్ధి, డ్రైనేజీలలో సిల్ట్ తొలగింపు పనులు పెద్ద ఎత్తున చేసి రైతాంగ సుదీర్ఘ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. పనిచేసే ప్రభుత్వానికి, మనందరం అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

తానా మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి మాట్లాడుతూ రైతు కోసం తానా కాన్సెప్ట్, పి. 4లో భాగంగా రైతులకు సహాయం చేయాలనే లక్ష్యంతో తానా తరపున రాజా, ఎమ్మెల్యే రాము ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 3 నియోజకవర్గాల్లో రూ. 1.03 కోట్లతో సహాయ కార్యక్రమాలు చేశామని, ఎమ్మెల్యే రాము కృషి ఫలితంగా నేడు గుడివాడలో కార్యక్రమం చేసినట్లు చెప్పారు. ప్రతి రైతుకూ టార్పలిన్లు అవసరమని, ఖరీదైన స్ప్రేయర్లను కూడా ఉచితంగా ఇవ్వడం పట్ల రైతులు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీతో ఇచ్చేవి ఉచితంగా అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే రాముకు, దాతృత్వంతో అందిస్తున్న తానా రాజాకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడివాడ, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, పోలవరపు వెంకట్రావు, జనసేన పార్టీ గుడ్లవల్లేరు మండల అధ్యక్షులు తోట చిన్నారి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ మజ్జాడ నాగరాజు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, గుడివాడ నియోజకవర్గ టిడిపి నాయకులు వెనిగళ్ళ నాగేశ్వరరావు, వల్లభనేని రంగబాబు, వలురుపల్లి వెంకటేశ్వరరావు, పులవర్తి డేవిడ్, అంజిరెడ్డి, పెద్ది వీరభద్రరావు, మల్లిపెద్ది సుబ్రమణ్యం, తోట వెంకటేశ్వరరావు, బుర్ర నాగేశ్వరరావు, గొర్ల శ్రీలక్ష్మి, మాదాల సునీత, అమర్ బాబు, దేవేంద్రుడు, బొప్పన శివప్రసాద్, రాజు, వంశీకృష్ణ, తోకల క్రాంతి, పిల్ల సాల్మన్, తోట సాయి గంగరాజు, రెడ్డిఅప్పరావు, దరపురెడ్డి శేషు, పామర్తి సత్తిబాబు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.






# ఛార్లెట్ లో మదర్స్ డే వేడుకలు విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు ఛార్లెట్ లో మే 16వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు దాదాపు 500మందికిపైగా మహిళలు రావడం విశేషం. అందులో తల్లితోపాటు, కూతుళ్ళు కూడా పెద్ద సంఖ్యలా ఈ వేడుకకు హాజరై సరికొత్త రికార్డును సృష్టించారు. ఓ వేడుకకు ఛార్లెట్ లో ఇంతమంది మహిళలు రావడం ఇదే మొదటిసారని నిర్వాహకులు చెప్పారు. ఆటలు, పాటలు, విందుభోజనాలు, డ్యాన్సలు, ఇతర కార్యక్రమాలతో వేడుకలు కన్నులవిందుగా జరిగాయి. తానా అధ్యక్షుడు నరేన్ కొడాలితోపాటు, కమ్యూనిటీ సర్వీస్ కో







ఆర్డినేటర్ సాయి బొల్లినేని తదితరులు ఈ వేడుకలకు హాజరయ్యారు. ఛార్లెట్ లో ఉన్న తానా హెల్త్ సర్వీసెస్ కో ఆర్టినేటర్ మాధురి ఏలూరి మొదటి నుంచి ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించడంతోపాటు వచ్చినవారంతా ఎంజాయ్ చేసేలా ఏర్పాట్లను చేశారు. ఎంతోమంది స్పాన్సర్లతో మాట్లాడటంతోపాటు, రాఫెల్ ప్రైజ్ లు ఇవ్వడంలోనూ, వచ్చిన ప్రతి ఒక్కరికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడంలోనూ, పెండ్లిభోజనాన్ని తలపించేలా భోజన ఏర్పాట్లు చేయడంలోనూ మాధురి ఏలూరి విశేష కృషి చేశారు. ఛార్లెట్ లో ఉన్న తానా నాయకులు టాగూర్ మల్లినేని, నాగపంచుమర్తి, కిరణ్ కొత్తపల్లి, రవి వడ్లమూడి తదితరులు కూడా ఈ వేడుక విజయవంతానికి కృషి చేశారు.

ఈ వేడుకకు అతిథిగా వర్జీనియా నుండి అందెలరవమిది ఫేమ్ ఇంద్రాణి దావలూరి వచ్చారు. ఆమె తనప్రసంగంలో మహిళల ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే సిన్సినాటి నుండి ప్రత్యేకంగా విచ్చేసిన ప్రముఖ యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్ 'అమ్మమ్మడు' కూడా ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె కూడా ఒక గేమ్ ను నిర్వహించి వచ్చినవారిలో ఉత్సాహాన్ని నింపారు. యాంకర్ స్రవంతి ప్రత్తిపాటి తనదైన శైలిలో ఎంతో హుందాగా, ఆకట్టుకునేలా కార్యక్రమాన్ని నడిపించడంతోపాటు వచ్చినవారితో వివిధ రకాలైన గేమ్సను నిర్వహించారు. తల్లీకూతుళ్ళ గేమ్స బాగా ఆకట్టుకుంది. ప్రముఖ సింగర్ స్నిగ్ధ ఎల్లేశ్వరపు ఆలపించిన మధురమైన గీతాలు ఆకట్టుకున్నాయి.

రాఫెల్ ప్రైజ్ లు కూడా అదిరిపోయేలా కనిపించాయి. డైమండ్ టాప్స్, గోల్డ్, సిల్వర్ కాయిన్స్, పట్టు చీరలు, స్వీట్ బాక్సులతోపాటు వచ్చినవారందరికీ రిటర్న్ గిఫ్టలు కూడా ఇచ్చారు.

ఈ సందర్భంగా నరేన్ కొడాలి మాట్లాడుతూ, ఛార్లెట్ లోని తానా నాయకులు ఈ మదర్స్ డే వేడుకలను అద్భుతంగా నిర్వహించారని ప్రశంసించారు. భవిష్యత్తులో తానా నిర్వహించే అన్నీ వేడుకలను, కార్యక్రమాలను సమష్టిగా విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన పద్మజ కొమ్మినేని, జ్యోత్స్న గంట, సౌమ్య శ్రీ తల్లాంకి, ఝాన్సీ అబ్బూరి, మరియు జ్యోత్స్న కాండ్లగుంటల అంకితభావాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రతి చిన్న విషయంలోనూ వారు తీసుకున్న శ్రద్ధ ఈ వేడుకను ఇంతటి రమణీయంగా మార్చిందని అభినందించారు. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా అండగా నిలిచిన స్పాన్సర్లకు, స్వచ్ఛందంగా సేవలందించిన వాలంటీర్లకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చినవారికి చక్కటి తెలుగు సంప్రదాయ భోజనాన్ని నిర్వాహకులు అందించడం విశేషం. సోడాలు, జ్యూస్ లు, ఐస్ క్రీములు, స్వీట్లు వంటి ఎన్నో రకాల పదార్థాలతో విందు భోజనాన్ని అందించారు.





# న్యూయార్క్‌లో తానా (TANA) ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం






హిక్స్‌విల్లే, న్యూయార్క్: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి నాయకత్వంలో తానా న్యూయార్క్ టీమ్ ఆధ్వర్యంలో హిక్స్‌విల్లేలోని అసామై హిందూ టెంపుల్‌లో నిర్వహించిన శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం విశేష భక్త జన సందోహంతో అత్యంత వైభవంగా జరిగినట్లు తానా న్యూయార్క్ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ భర్తవరపు, ఈవెంట్ కోఆర్డినేటర్ ప్రసాద్ కోయి, సుచరిత అనంతనేని, రజిత కల్లూరి తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సుమారు 500 మంది భక్తుల సమక్షంలో జరిగిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో సాగింది.

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులతో, ప్రముఖ ఆగమ పండితులు శ్రీ వెంకటాచార్యులు (పిట్స్‌బర్గ్ హెడ్ ప్రీస్ట్), ప్రముఖ వేద పండితులు శ్రీ హనుమంతరావు గార్ల ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) సంప్రదాయ విధానంలో ఈ పవిత్ర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి, కోశాధికారి రాజా కసుకుర్తి, మిడ్-అట్లాంటిక్ రీజినల్ కోఆర్డినేటర్ ఫణి కంతేటి, న్యూ జెర్సీ రీజినల్ కోఆర్డినేటర్ సుధీర్ నారెపలేపు, యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి, ఫౌండేషన్ కోశాధికారి శ్రీనివాస్ ఓరుగంటి, ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేక, దశరథ్ తలపనేని తదితరులు హాజరై కార్యక్రమ విజయానికి తోడ్పడ్డారు. ఈ సందర్భంగా రవి పొట్లూరి మాట్లాడుతూ, న్యూయార్క్‌లో ఇంత వైభవంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం నిర్వహించడం ఆనందదాయకమని, తానా చరిత్రలో ఇది ఒక విశిష్టమైన కార్యక్రమంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన శ్రీనివాస్ భర్తవరపు, ప్రసాద్ కోయి మరియు న్యూయార్క్ టీమ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువల పరిరక్షణతో పాటు కమ్యూనిటీ బలోపేతమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని శ్రీనివాస్ భర్తవరపు తెలిపారు.

న్యూయార్క్ టీమ్ సభ్యులు దిలీప్ ముసునూరు, శ్రీనివాస్ నాదెళ్ల, జితేంద్ర యార్లగడ్డ, ఉమా పోలిరెడ్డి, శ్రీనివాస్ పలాటి, ప్రదీప్ అరవేటి, రాజేష్ కడియాల, సునీల్ చల్లగుళ్ల, రవీంద్ర ఉప్పాల, సురేష్ మల్నీడి, కృష్ణకిషోర్ జమ్ముల, శ్రీహరి పర్ణ, కలీం మహమ్మద్, రాఘవేంద్ర మాదాల, విజయ్ కుమార్ లావు తదితరులు కార్యక్రమ విజయానికి విశేష కృషి చేశారు. తానా వాలంటీర్లు ఆశ్రిత కోయి, సమన్విత మిన్నెకంటి, గీతికా చల్ల, వరుణ్ భర్తవరపు, శరణ్ భర్తవరపు, రజిత్ రెడ్డి, రమ్య రెడ్డి, శ్రీప్రియా శ్రీధర్, కావ్య మల్లేపల్లి, మజ్జి తులసీలక్ష్మి, శాన్వి కంకణాల, అందించిన సేవలు కార్యక్రమ విజయానికి ముఖ్య కారణమయ్యాయి.

స్పెషల్ గెస్ట్ టౌన్ అఫ్ నార్త్ హేంప్స్టీడ్ (Town Of North Hempstead) Town Clerk, Ragini Srivastava గారు తానా నిర్వహించిన ఈ కార్యక్రమానికి విచ్చేసి తానా చేసే సేవలను కొనియాడారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించడంలో సహకరించిన భక్తులందరికీ తానా న్యూయార్క్ టీమ్ తరఫున న్యూయార్క్ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ భర్తవరపు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రాణాలను కాపాడే నైపుణ్యాలపై అవగాహన కల్పించిన తానా (TANA) న్యూజెర్సీ CPR & AED శిక్షణ కార్యక్రమం



తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) న్యూజెర్సీ బృందం ఆధ్వర్యంలో కెండల్ పార్క్ ఫస్ట్ ఎయిడ్ అండ్ రెస్క్యూ స్క్వాడ్‌లో విజయవంతంగా CPR & AED శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కుటుంబాలు, యువత, విద్యార్థులు మరియు స్థానిక కమ్యూనిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే కీలక నైపుణ్యాలను అభ్యసించారు.

ఈ శిక్షణను చీఫ్ అల్ లో-బీర్ నిర్వహించారు. గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, సీపీఆర్ (Cardiopulmonary Resuscitation) ఎలా చేయాలి, AED (Automated External Defibrillator) పరికరాన్ని ఎలా ఉపయోగించాలి వంటి అంశాలపై ఆయన సమగ్రంగా అవగాహన కల్పించారు. పాల్గొన్నవారు ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా మరియు శిక్షణ మోడల్స్‌పై ప్రాక్టికల్‌గా అభ్యసించి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే నమ్మకాన్ని పెంపొందించుకున్నారు.

**చీఫ్ అల్ లో-బీర్ మాట్లాడుతూ:**

"తానా అందించిన LUCAS Chest Compression System మా అత్యవసర సేవల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచింది. ఈ పరికరం గుండెపోటు వచ్చిన రోగులకు ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో కూడా నిరంతరాయంగా, నాణ్యమైన ఛెస్ట్ కంప్రెషన్స్ అందించడానికి ఎంతో సహాయపడుతోంది. గత రెండు సంవత్సరాలుగా ఇది మా ప్రాంతంలో అనేక ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించింది. ప్రజల భద్రత కోసం ఇలాంటి విలువైన పరికరాన్ని అందించిన తానాకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు."తెలిపారు.

**తానా కోశాధికారి రాజా కసుకుర్తి మాట్లాడుతూ:**



"తానా కేవలం సాంస్కృతిక సంస్థ మాత్రమే కాదు. సమాజానికి సేవ చేయడం, అవగాహన కల్పించడం, ప్రజలను శక్తివంతం చేయడం మా ప్రధాన లక్ష్యం. జూ= మరియు ాజుణ శిక్షణ వంటి కార్యక్రమాలు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడగల నైపుణ్యాలను అందిస్తాయి. ఉత్తర అమెరికా మరియు భారతదేశంలో తానా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఆహార పంపిణీ, యువత అభివృద్ధి కార్యక్రమాలు, విద్యా కార్యక్రమాలు, రైతు సహాయ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, విపత్తు సహాయక చర్యలు వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తోంది."

# చార్లెట్‌లో 'నాట్స్' ఉచిత వైద్య శిబిరం




అమెరికాలో భాషే రమ్యం.. సేవే గమ్యం అంటూ సేవలందిస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా చార్లెట్ చాప్టర్ ఆధ్వర్యంలో స్థానిక ప్రవాస తెలుగు వారి కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది. సమాజంలో ఆరోగ్య అవగాహనను పెంపొందించడం, నివారణోపాయాలపై సరైన మార్గదర్శకత్వం అందించడమే లక్ష్యంగా 'క్రిష్యా కేర్స్' వేదికగా ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది., 50 మందికి పైగా రిజిస్టర్ చేసుకుని ఉచిత వైద్య సేవలను, సలహాలను పొందారు.

ఈ హెల్త్ క్యాంప్‌లో నలుగురు ప్రసిద్ధ నిపుణులైన వైద్యులు పాల్గొని తమ అమూల్యమైన సేవలను అందించారు. గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వినీత్ కొర్రపాటి, ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ కిషన్ మరమరాజ్, కార్డియాలజిస్ట్ డాక్టర్ కార్తీక్ శరగోపం, ఆంకాలజిస్ట్ డాక్టర్ గీతా వల్లభనేనిలు ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన వారికి ఉచితంగా వైద్య సేవలు అందించారు. గుండె జబ్బులు, జీర్ణక్రియ సమస్యలు, క్యాన్సర్ నివారణోపాయాలతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ఎలా అలవర్చుకోవాలనే అంశాలపై రోగులకు వారు అమూల్యమైన సలహాలు, సూచనలు అందించారు. నిపుణులైన డాక్టర్లను నేరుగా కలిసి తమ ఆరోగ్య సమస్యలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పించడంపై లబ్ధిదారులు 'నాట్స్' ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ వైద్య శిబిరం కోసం నాట్స్ చార్లెట్ చాప్టర్ ఆర్గనైజింగ్ టీమ్, వాలంటీర్లు సమిష్టి కృషితో ఈ వైద్య శిబిరం విజయవంతమైంది. ముఖ్యంగా ఈ మెడికల్ క్యాంప్ ప్లానింగ్, మేనేజ్‌మెంట్‌లను క్రమశిక్షణతో, సమర్థవంతంగా నిర్వహించడంలో యువ వాలంటీర్లు పోషించిన పాత్ర అభినందనీయం. వారి ఉత్సాహం, నిబద్ధత ఈ మెడికల్ క్యాంప్ విజయవంతం కావడానికి ఎంతగానో తోడ్పడ్డాయని నాట్స్ నాయకులు యువ వాలంటీర్లను ప్రత్యేకంగా అభినందించారు. సమాజ శ్రేయస్సు కోసం నిర్వహించిన ఈ బృహత్తర కార్యక్రమానికి సహకరించిన వైద్యులకు, వాలంటీర్లకు, స్పాన్సర్లకు నాట్స్ కృతజ్ఞతలు తెలిపింది. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు,నిర్వహణలో చొరవ చూపించిన చార్లెట్ చాప్టర్ నాట్స్ నాయకులను నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల, నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడి ప్రత్యేకంగా అభినందించారు.



# వైభవంగా నాట్స్ సాంస్కృతిక సంబరాలు

అమెరికాలో తెలుగు సంస్కృతి గొప్ప తనాన్ని చాటేలా ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్... సాంస్కృతిక సంబరాలను ఘనంగా నిర్వహించింది. న్యూజెర్సీ చాప్టర్ ఆధ్వర్యంలో ఫోర్డ్స్ నగరంలోని రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడి నేతృత్వం లో నిర్వహించిన ఈ సాంస్కృతిక సంబరాలు తెలుగు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించాయి. ఈ స్థానిక ప్రవాస తెలుగు వారు భారీ సంఖ్యలో ఈ సంబరాలకు తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఇటీవలే పద్మ పురస్కారాలు వరించిన ప్రముఖ చలనచిత్ర నటుడు డాక్టర్ మాగంటి మురళీమోహన్ అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ దత్తాత్రేయుడు నోరిలను నాట్స్ నాయకులు కిషోర్ కంచర్ల, శ్రీహరి మండాడి, ప్రశాంత్ పిన్నమనేని, మోహన్ కృష్ణ మన్నవ. సామ్ మద్దాలి, అరుణ గంటి, రాజ్ అల్లాడ , బిందు యలమంచిలి, టీపీ రావు, శ్యామ్ నాళం, శ్రీనివాస్ మెంట, శ్రీనివాస్ భీమినేని, హరినాథ్ బుంగటావుల, కిరణ్ మందడి, మురళి మేడిచర్ల తదితరులు ఈ సంబరాలవేదికపై ఘనంగా సత్కరించారు.

సమాజానికి, తెలుగు జాతికి మురళీమోహన్, డాక్టర్ నోరి చేసిన అసమాన సేవలను నాట్స్ నాయకులు కొనియాడారు. అమెరికాలో ఉంటున్న తెలుగు వారు తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రముఖ నటుడు మురళీమోహన్ అన్నారు. మన తెలుగు మూలాలను ఎప్పటికి మరిచిపోకుండా ఉండాలని ఆయన సూచించారు. అలాగే తెలుగువారు జీవితంలో ఎదగడానికి కావాల్సిన వ్యక్తిత్వ వికాసం గురించి మురళీమోహన్ వివరించారు.

క్యాన్సర్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ నోరి దత్తాత్రేయ వివరించారు. కాన్సర్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవశ్యకతను నోరి వివరించారు. అలాగే ఎన్టీఆర్ సతీమణి బసవతారకంకు తాను గతంలో చికిత్స చేసిన రోజులను ఆయన గుర్తు చేసుకున్నారు.

ప్రవాసంలో ఉన్న తెలుగు వారందరినీ ఒకే తాటిపైకి తెచ్చి, మన సంస్కృతిని కాపాడుకోవడానికి నాట్స్ నిరంతరం కృషి చేస్తుందని నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల అన్నారు. భాషే రమ్యం .. సేవే గమ్యం అనే నినాదాన్ని విధానంగా మార్చుకుని నాట్స్ ముందుకు సాగుతుందని తెలిపారు. అమెరికాలో తెలుగు వారి మేలు కోసం నాట్స్ ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడి అన్నారు. అమెరికాలో తన హయాంలో 12 నాట్స్ చాప్టర్లను ప్రారంభించామని తెలిపారు. తెలుగువారికి ఏ కష్టమొచ్చినా నాట్స్ హెల్ప్‌లైన్ ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. గడిచిన రెండేళ్లలో ఇటు అమెరికాలో, అటు ఇండియాలో నాట్స్ తెలుగువారికి మరింత చేరువైందని తెలిపారు.

# ప్రముఖ దర్శకుడు, నటుడు భారతీ రాజా (84) కన్నుమూత

దక్షిణాది చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ దర్శకుడు, నటుడు భారతీ రాజా (85) కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోభారంతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, చెన్నైలోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. భారతీరాజా మరణ వార్తతో తమిళ సినీ పరిశ్రమతో పాటు దేశవ్యాప్తంగా సినీ అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. 2025 మార్చిలో భారతీరాజా కుమారుడు మనోజ్ భారతీ రాజా కేవలం 48 ఏళ్ల వయసులో గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఈ విషాదాన్ని భారతీరాజా తట్టుకోలేకపోయారని కుటుంబ సభ్యులు, సన్నిహితులు చెబుతుంటారు. కొడుకు అంత్యక్రియల సమయంలో ఆయన తీవ్ర ఆవేదనకు గురైన దృశ్యాలు అప్పట్లో అందరినీ కలచివేశాయి. పుత్రశోకం నుంచి పూర్తిగా కోలుకోలేకపోయిన భారతీరాజా ఆరోగ్యం క్రమంగా మరింత బలహీనపడింది.

గత ఏడాది డిసెంబర్‌లో శ్వాసకోశ సంబంధిత సమస్యలు, ఉబ్బసం కారణంగా భారతీరాజాను చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందినప్పటికీ, వయసు పైబడటంతో ఆయన ఆరోగ్య పరిస్థితి తరచూ ఆందోళనకరంగా మారింది. 1977లో విడుదలైన 16 వయాతినిలే (తెలుగులో 'పదహారేళ్ల వయసు') చిత్రంతో భారతీరాజా దర్శకుడిగా సినీ పరిశ్రమకు పరిచయమయ్యారు.



గ్రామీణ నేపథ్య కథలను సహజత్వంతో వెండితెరపై ఆవిష్కరించి తమిళ సినిమాకు కొత్త దిశను చూపించారు.



# స్పిరిట్ లో పోలీసాఫీసర్‌గా ప్రభాస్

పాన్ ఇండియా సూపర్‌స్టార్ ప్రభాస్ , సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో రూపొందుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం ' స్పిరిట్ '. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి చిత్రాలతో భారతీయ సినిమా బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించిన సందీప్ వంగా, ఇప్పుడు ప్రభాస్‌ను ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా చూపించేందుకు సిద్ధమయ్యారు. పాన్-ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామా ప్రస్తుతం సినీ ప్రియుల్లో హాట్ టాపిక్‌గా మారింది. కాగా ఈ సినిమాలో త్రుప్తి దిమ్రిని హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభాస్ లుక్ కూడా పక్కా వైల్డ్ అండ్ మాస్ అవతార్ లో లో ఉంది. కాగా మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ తో సందీప్ రెడ్డితో మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా పూర్తి చేశాడు. ఈ చిత్రాన్ని టి-సిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అన్నట్టు 'స్పిరిట్' మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందని.. సందీప్ రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమాగా ఇది  రాబోతుంది. 'స్పిరిట్' ఒక ఇంటెన్సివ్ పోలీస్ యాక్షన్ థ్రిల్లర్‌గా అని చెబుతున్నారు. అంతర్జాతీయ నేర ముఠాల నేపథ్యంలో సాగే ఈ కథలో ప్రభాస్ ఒక శక్తిమంతమైన ఐపీఎస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ప్రభాస్ కెరీర్‌లోనే మొదటిసారిగా పూర్తిస్థాయి పోలీస్ పాత్రలో, అది కూడా సందీప్ వంగా శైలిలో రస్టిక్ లుక్‌లో కనిపించనుండటం విశేషం. ఇండస్ట్రీ టాక్ ప్రకారం ఈ సినిమాలో ప్రభాస్ మూడు భిన్నమైన లుక్స్‌లో అలరించబోతున్నారు. ఆయన బాడీ లాంగ్వేజ్, మేకోవర్ ఈ సినిమాకు హైలైట్‌గా నిలవనున్నాయి. ఇక ఈ సినిమాలో కీలక పాత్రల కోసం భారీ స్టార్ కాస్ట్‌ను ఎంపిక చేశారు. వివేక్ ఒబెరాయ్, కాంచన వంటి వారు ముఖ్య భూమికల్లో కనిపించనున్నారు. ఈ చిత్రంలో సీనియర్ నటి నదియా ఒక అత్యంత కీలకమైన పాత్రలో కనిపించబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తుండగా, సందీప్ వంగా మార్క్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

# మాట నిలబెట్టుకున్న టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ రష్మిక

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ తన తండ్రి స్వగ్రామం నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గంలోని తుమ్మన్‌పేటకి రష్మికతో కలిసి వెళ్లారు. ఫిబ్రవరిలో రష్మిక మందన్నతో కలిసి ప్రకటించిన "చిన్ననాటి కల"ను నిజం చేస్తూ ప్రకటన విడుదల చేశారు విజయ్. అచ్చంపేట మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల్లో 9వ, 10వ తరగతి చదువుతూ.. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 180 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు దేవరకొండ ఫౌండేషన్ ప్రకటించింది. కష్టపడి చదివి తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టిన ఆ 180 మంది విద్యార్థుల పూర్తి జాబితాను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. దేవరకొండ ఫౌండేషన్ ద్వారా కేవలం సినిమాలే కాదు, సమాజ సేవలోనూ తాము ఎప్పుడూ ముందుంటామని మరోసారి నిరూపించిన స్టార్ కపుల్ "విరోష్". సొంతూరితో ఎమోషనల్ బాండింగ్ ఉంది అని ఊరికి చేయాల్సింది చాలా ఉంది అని భావోద్వేగంగా  విజయ్ ప్రకటించారు.






# రవితేజ 77 వ చిత్రం 'ఇరుముడి' భక్తి, ఫ్యామిలీ సెంటిమెంట్ మూవీ

శివ నిర్మాణ దర్శకత్వంలో మాస్ మహా రాజ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'ఇరుముడి 'ఈ చిత్రంలో రవితేజ అయ్యప్ప స్వామి భక్తుడిగా, కూతురిని ఎంతో ప్రేమించే తండ్రిగా నటిస్తున్నారు. ఇది ఫ్యామిలీ సెంటిమెంట్ మరియు యాక్షన్ అంశాల కలయికతో రూపొందుతోంది. ఈ సినిమాకు జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 21, 2026 న విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్ మరియు గ్లింప్స్ ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందనను పొందాయి.


Skyline
BUILDING PERMISSION NO. IIC/0582/2022
RERA NO. PO2400005946
www.rera.telangana.gov.in
CANDEUR
Build with Honesty
Ascending Above The Rest
6,250 - 11,999 Sq. Ft.
₹8.5 CR* Onwards
T&C APPLY*
Scan for Website
1 Sky Villa Per Floor
59 Floors
13 Ft. Ceiling Height
Enquire For More:
+91 9115 8888 33
Financial District, Hyderabad
A rare blend of calm surroundings and city convenience


ETERNIA
CANDEUR
Build with Honesty
Building Permit No. 001399/HMDA/00375/SWBP/MDL1/2025
TG RERA Registration No: P02200010709
rera.telangana.gov.in
NOT JUST ANOTHER ADDRESS
A NEW BENCHMARK
Live above everything else
Bachupally
7.5
Acres
2, 2.5 & 3
BHK Homes
2 Clubhouses
68,000+ Sft.
₹1.2Cr*
Onwards
PAY 50% + PAY 50%
T&C APPLY*
81959 95999
candeureternia.in